"ఇంట్లో నాలుగు కుటుంబాలు ఈ మండువా లోగిట్లో కాపురం వుంటున్నపుపడు చప్పుళ్ళు, శబ్దాలు, వాటావుంతీ, ఏడుపులు పెడబొబ్బలు, టి.వి.సౌండ్లు, సెల్‌ఫోన్ల రింగ్‌టోన్లు లేకుండా వుంటుందేవిటి?'' అంది మణిపూర్ణిమ.

ఇంటికి పెద్ద కోడలుగా ఆవిడ మాటలు ఎప్పుడూ అలాగే వుంటాయి. పైగా ఆమె భర్త రంగనాథం ఆ ఊరికి సర్పంచ్‌గా పదేళ్ళు అధికారం చెలాయించి ఉమ్మడి ఆస్తిలో ఐదెకరాలు అమ్మేశాడు. ఇలా

# కుండమార్పిడి

కాదనుకుని మిగిలిన ముగ్గురు తమ్ముళ్ళూ ఏకమై కూడ బలుక్కుని ఆస్తి పంపకాల డ్రామా ఆడక తప్పింది కాదు.

రంగనాథం తండ్రిపోయి చానాళ్ళయ్యింది. తల్లికి రెండెకరాలు భర్త మనువర్తిగా వ్రాసారు. నలుగురు అన్నదమ్ములు. మిగిలిన ఆస్తిని రంగనాథం తగలేసింది మినహాయించి అతనికి రెండెకరాలే వాటా పెట్టారు. మిగిలిన ముగ్గురూ తలో నాలుగెకరాలు పంచుకున్నారు. అందుకు కారణం నలుగురు తోటి కోడళ్ళలో వచ్చిన తేడాబాడాలే!

ఉన్న మండువాలోగిలి నాలుగు పోర్షన్లూ నలుగు రన్నదమ్ములు సమంగా పంచేసుకున్నారు. ప్రతీపోర్షన్‌కీ రెండేసీ పడుకునే గదులు, వంటగది, బాత్ అండ్ లిట్రిన్స్ ఎవరి మటుకు వాళ్ళు వేరుపడ్డాక కట్టుకున్నారు. మాజీ ప్రెసిడెంటు రంగనాథం తల్లిపాలం రెండెకరాలు తానే పండించి, తల్లికి ఫలసాయాన్ని అమ్మి ఇచ్చేవాడు.

రంగనాథం పెద్ద తమ్ముడు నూకారావు. అతని వాటా నాలుగెకరాలకు తోడు భార్య పుట్టింటి నుండి రెండు ఎకరాలు తెచ్చుకుంది. నూకారావు అత్తగారి ఊళ్ళో పాలం రెండెకరాలుఅమ్మేసి, ఆ సొమ్ముతో స్వంత ఊళ్ళో ఉన్న అమ్ముతున్న తమ పాలంలోని రెండెకరాలు కొని పాలం పైవాడికి పోకుండా ఆపుకోగలిగాడు. అతని ఆస్తి ఇప్పుడు ఆరెకరాలయ్యింది.

రెండో తమ్ముడి పేరు మంగపతి. అతని భార్య చారుమతి మూగది. ఆమెను చేసుకోవడంవల్ల రంగనాథం పెట్టిన కండిషన్‌తో ఆమె తాలూకు పుట్టింటి ఆస్తి ఐదెకరాలూ కూతురి పేరా వ్రాశారు. అందుక్కారణం ఆమె మంగపతి అత్తమామలకు ఒక్కత్తే కూతురు గనుక.

మంగపతి పెద్దగా చదువుకోలేదు. నలుగురన్నదమ్ములోకీ మంగపతి ఆస్తే ఎక్కువ. తొమ్మిదెకరాలు మాగాణీ. ముఖ్యంగా అతను వ్యవసాయాన్నే పూర్తిగా నమ్ముకున్న వ్యక్తి. నూకారావు తన వ్యవసాయం చేసుకుంటూ ధాన్యం వ్యాపారం స్వంతంగా చేస్తున్నాడు. నాలుగోవాడు రామమూర్తి.

చిన్నప్పట్నుంచీ చదువు సంధ్యలంటే అతనికి ఇష్టంకావడంవల్ల బి.కాం పాసై, వచ్చిన మార్కులతో

డా|| మంతెన సూర్యనారాయణ రాజు

ఎం.ఆర్.ఓ ఆఫీసులో గుమస్తాగా ప్రవేశించి ఆర్.ఐ స్థాయికి చేరుకోగలిగాడు. మిక్కిలి జాగ్రత్తగలిగినవాడు. పైపెచ్చు అతని భార్య టీచర్‌గా ఉద్యోగం వేరే ఊళ్ళో చేస్తోంది. ఆమె పేరు సుకుమారి. పుట్టింటి నుంచి ఆస్తి పాస్తులేమీ తెచ్చుకోలేదు.

రామ్మూర్తి సుకుమారిలది ప్రేమవివాహం. అదీ రంగనాధం ఇష్టంతో జరిగినపెళ్ళే! ఆ ఇల్లు చూపరులకు నిత్యం కళకళలాడుతూ కనిపిస్తుంటుంది. పెద్దవాడు రంగనాథానికి ముగ్గురు ఆడపిల్లలు. పెద్దాళ్ళిద్దరికీ ఎప్పుడో పెళ్ళిళ్ళుచేసి అత్తారింటికి పంపించేశాడు. మూడోపిల్ల ఇంకా చదువుకుంటోంది.

రెండోవాడు నూకారావుకి ఇద్దరూ మగపిల్లలే! అతని భార్య రంగనాయకి చాలా గట్టిది. తన పెద్దకొడుకుని వాళ్ళ అక్కగారికి పిల్లలు లేకపోతే దత్తతకిచ్చింది. అందు వల్ల ఇప్పుడు నూకారావు దంపతులకు ఒక్కడే కొడుకు కింద లెక్క.

మూడోవాడు మంగపతి చారుమతి దంపతులకు ఒకే ఒక ఆడపిల్ల. ఎనిమిదో తరగతి చదువుతోంది. చిన్న వాడైన రామమూర్తికి పిల్లలు ఇంకా కలుగలేదు. సుకు మారి కూడా చాలా లెక్కల్లో మనిషి. ఎవరితోటైనా ఆచి తూచి మాట్లాడే మనస్తత్వం. తోటికోడళ్ళు నలుగుర్లో పెద్దామెకు కొద్దిగా గర్వం. మిగిలిన ముగ్గురూ కలిసి కట్టుగా ఉంటారు.

ఎప్పుడూ ఏదో శుభకార్యం జరుగుతూ ఆయిల్లు నిత్య కళ్యాణం పచ్చతోరణంలా అలరారుతూ ఉంటుంది. ఒక్క రామమూర్తి దంపతులు మాత్రం ప్రొద్దున్న వండి వార్చుకు తిన్నాక మగడు మండల కేంద్రానికి, సుకుమారి మరో ఊరికి ఉద్యోగం నిమిత్తం వెళ్తారు. తిరిగి వచ్చేటప్పటికి రాత్రి ఎనిమిదో, తొమ్మిదో గంటలవుతుంది. రాగానే మళ్ళీ వంటా వార్పూ. కాస్సేపు ఏ టీ.వీనో చూడ్డం నిద్రపోవడం.

పెద్దవాడైన రంగనాథం భార్య మణిపూర్ణిమ ఇంకా తన భర్త పదవిలో ఉన్నాడనే భ్రమతో అందరిమీద పెత్త నం చెలాయింపజూస్తుంది. కానీ నూకారావు పెళ్ళం రంగ నాయకి పెద్ద తోటికోడల్ని అసలు లెక్కచెయ్యదు.

మూడో ఆమె చారుమతిది మాట్లాడలేని పరిస్థితి. ఏదో సైగలు చేసి చెబుతుంది. మంగపతి రోజులో మూడొంతుల సమయం వ్యవసాయానికే కేటా యిస్తాడు. ఇంటి విషయాలు భార్యే కూతురి సహా యంతో చూసుకుంటుంది.

ఆ మండువాలోగిలి కట్టి వంద సంవత్సరాలయ్యింది.

## పెహచ్చరిక

కరువు కోరలు చాచింది
కాలనాగులా కుందూనది
ప్రళయ వరద ధారలతో
పెనవేసుకుంది కృష్ణమ్మ
గరళకంఠుని మెడలో సర్పంలా
ఉగ్రతాండవమాడింది
ముంపు ముప్పు మోసుకొస్తూ
వరద బురదతో తుంగభద్ర
క్షణక్షణం భయంతో
బెంబేలెత్తిపోయాయి
ప్రకాశ, శ్రీశైల, నాగార్జున డాములు
ఎటుచూసినా బిక్కుబిక్కుంటూ
ఆర్తనాదాలు, ఆకలి చూపుల్ని చూస్తూ
మానవత్వం మిగిలుందని... నదులన్నీ...
శాంతించాయని అనుకోవద్దు
పులిమీద పుట్రలా ప్రకృతి
కన్నెర్ర చేస్తుందన్న సత్యాన్ని చెప్తూ
తనతో పరాచకాలాడొద్దని
మానవాళికి హెచ్చరిక జారీ చేస్తూ...

ఈ వేమన

తమ్ముడూ దీన్ని విప్పి ఎవరి స్థలంలో వాళ్ళు సపరేట్‌గా చిన్న చిన్న డాబాలు కట్టుకుందాం అని నూకారావు మంగ పతికి చెప్పాడు. అదే విషయం పెద్దవాడింట్లోనే వుంటున్న తల్లికీ చెప్పాడు.

తల్లిమాత్రం ఆ మండువాలోగిల్ని పడగొట్టడానికి ససేమిరా అంగీకరించలేదు. కంటనీరు పెట్టుకుని రంగ నాథం చెవిలోనేసింది.

రంగనాథానికీ ఆ ఇల్లు పడగొట్టినా సపరేట్‌గా ఇల్లు

కట్టుకోగల డబ్బు కూడా లేదు. ఇష్టమూ లేదు. మీదు మిక్కిలి మూడో కూతురు పెద్ద మనిషై నాలుగేళ్ళు కావస్తోంది. ఆమెకూ పెళ్ళిచేసి ఓ అయ్య చేతిలో పెట్టాకే తప్ప తన స్థితి చక్కబడదు. గుండెలమీద కుంపటిలా ఆ పిల్ల చదువో పక్కా, పెళ్ళో పక్కా, ఎప్పటికీ ఇబ్బంది గానే ఉంది అతని స్థితి.

ఇల్లు పడగొట్టి రెండు గదులు బాత్రూం, లెట్రిన్‌లదీ కట్టాలన్నా ఎంత సింపుల్‌గా వేసుకున్నా శృంగారాలు లేకున్నా కనీసం మూడున్నర లక్షలదాకా కావాలి. పెళ్ళే చేస్తాడా! ఇల్లే కడతాడా! రంగానాథానికి పెద్ద పిల్ల. చిన్న పిల్లల పెళ్ళిళ్ళ కోసం చేసిన అప్పులూ కొద్దిగా ఇంకా మిగిలి ఉన్నాయి.

ఆ విషయం అతని పెద్ద తమ్ముడు నూకారావుకీ తెలుసు. అందుకే భార్య రంగనాయకితో ఇల్లు పడగొడితే అన్నయ్య చాలా ఇబ్బందులు పడతాడని, ఆప్రయత్నం వాయిదా వేద్దామని చెప్పి వప్పించాడు.

నూకారావు, మంగపతి ఒకరితో ఒకరు నూరేళ్ళై పోయింది ఈ కొంప పడగొట్టకపోతే ఏదోఅరిష్టం అని చెప్పుకోవడం విన్నాడు రంగనాథం.

వెంటనే సోదరులిద్దరి దగ్గరకూ వచ్చి ''నిజమేరా తమ్ముళ్ళూ! మీ మాటవిని కట్టుకునేవాణ్ణే కాని... ఇవ్వాళ దీన్ని పడగొడితే నేను అమ్మా వీధిలో కాపురం పెట్టుకోవాలి. నా ఆఖరి కూతురు పెళ్ళికెదిగి గుండెలమీద కుంపటై కూర్చుంది. చేతిలో పైసా నిలవలేదు సరిగదా! తాటిఆకుల ఇల్లు వెయ్యాలన్నా కనీసం ఎనభైవేలు అధమం అవుతుంది'' అన్నాడు.

రామ్మూర్తి ఆదివారం కావడంతో అక్కడికొస్తే విషయం తనే చెప్పాడు చిన్న తమ్ముడికి. అదీగాక మా చిన్నపిల్ల చదువు ఈ ఏడాది మార్చి నాటికి గాని పూర్తి కాదు. పైగా పెళ్ళీడుకొచ్చింది అది.నువ్వన్నా వీళ్ళకి ఈ ఇల్లు పడగొట్టవద్దని చెప్పరా అన్నాడు.

పెద్దన్న రంగనాథం మాటను తీసి పారేయలేక రామూర్తి నీ ఇష్టం అన్నయ్యా నీకెలా తోస్తే అలా చెయ్యి అన్నాడు. తమ్ముళ్ళు ముగ్గురూ కూడబలుక్కున్నట్టు ఇప్పట్లో దీనిని పడగొట్టొద్దు, నాన్నకు ఈ ఇల్లంటే పంచ ప్రాణాలూ అని తాత్కాలికంగా ఆ ప్రపోజల్ విరమించుకున్నారు ఆ అన్నదమ్ములు.

❖ ❖ ❖

మంగపతి ప్రొద్దుపోయి పొలంలో కలుపు తీయించి దూడా ఆవుని పాకలో కట్టేసి పాలుపితుక్కుని ఇంటికి తిరిగి వస్తున్నాడు. రాత్రి ఎనిమిదిన్నర గంటలు కావస్తోంది. పుంతలో నడుస్తూ వస్తుండగా మెత్తగా కాలికేదే తగిలినట్లైంది. అది తాచుపాము వెంటనే కాటేసింది. ఇంటికొచ్చేటప్పటికే అతని నోటంటా తెల్లని నురగ లొస్తున్నాయి. వళ్ళంతా నీలంగా మారబోతున్నది.

సమయానికి నూకారావు కూడా ఇంట్లో లేడు. భర్త స్థితిని గమనించి చారుమతి ఏడుస్తోంది. ఎలా పసిగట్టిందో నూకారావు భార్య రంగనాయకి తోటికోడలి కూతుర్ని అడిగి విషయం తెలుసుకుని పెద్ద బావగారి దగ్గరకు పరిగెట్టుకెళ్ళి చెప్పింది. వెంటనే రంగనాథం

*విజయవాడ నల్లూరివారి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ వేదికపై ఉగాది కవితల పోటీలో ప్రసంగిస్తున్న పన్యారం సాంబశివరావు. చిత్రంలో నల్లూరు వెంకటసుబ్బారావు, బడుగు వీరవెంకటరావు తదితరులు.*

*జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవ వేడుకల్లో సృజనా పురస్కారం అందుకొంటున్న శ్రీమతి వాకా మంజుల. చిత్రంలో డా॥ పాలకుర్తి మధుసూదనరావు, పి.విజయబాబు తదితరులు.*

తమ్ముడిని చూసి ఆకుపసరు వైద్యం చేసే సంజీవరావుకి కబురెట్టాడు. అతగాడు రావడం పసరు పిండటం వెంటవెంటనే జరిగిపోయాయి. రెండు గంటల్లో ఆ పసరు పనిచేసి మంగపతి బ్రతికాడు.

మూగదైన చారుమతి బావగారి దగ్గరకెళ్ళి అతని కాళ్ళమీద పడి మీవల్లే నా భర్త నాకుదక్కాడని శోకదేవతా తనమూగవేదనను వ్యక్తం చేసింది. రంగనాథం మరదల్ని ఓదారుస్తూ అమ్మా వాడు నా తమ్ముడు, వాడిని కాపాడటం నా ధర్మం. వెళ్ళు, వెళ్ళి ఎటువంటి దిగులూ లేకుండా వాడిని చూడు అని చెప్పాడు.

ప్రొద్దుపోయి ఇంటికొచ్చిన నూకారావుతో రంగనాయకి జరిగిన విషయం చెప్పింది. ఆలస్యం చెయ్యకుండా తమ్ముడిని మరదల్ని కూతుర్ని పలకరించి వచ్చాడు.

ఇవ్వాళ మండువాలోగిట్లో నలుగురూ కాపురముంటున్న కారణంగా అతని బ్రతికాడు. లేకపోతే ఆ మూగామెతో వేరేచోట వుంటే ఈపాటికి మంగపతి కాటికెళ్ళేవాడే అనుకున్నారు.

రామమూర్తి సుకుమారితోచెప్పి తాను పనిచేసే మండల కేంద్రంలో ఐదుసెంట్లు ఇంటిస్థలం (జాగ) కొన్నాడు. అది రిజిస్ట్రేషన్ చేయించుకొచ్చేటప్పటికి రాత్రి పదయ్యింది. అన్నగార్ని భార్యతోపాటు వెళ్ళి పలకరించి వచ్చాడు. ఎప్పటికైనా ఆ మండల కేంద్రంలో ఇల్లు కట్టుకోవాలని ఆ దంపతుల ఆరాటం. అందుకే అందుకు సరిపడే డబ్బు కూడబెట్టుకోసాగారు.

ఆ ఏడాది ధాన్యంరేటు బాగా ప్రభుత్వం పెంచిన కారణంగా నూకారావుకి లాభాలే లాభాలు వచ్చిపడ్డాయి. అవసరానికి మించిన డబ్బు, దానితో పైగా ఇద్దరి కొడుకుల్లో ఒకడు దత్తుకెళ్ళాడు. అందువల్ల పంటతాలుకు సొమ్మువల్ల రంగనాయకికి బోలెడన్ని నగలు చేయించాడు.

పట్టణంలో తన తోటి వ్యాపార మిత్రుల స్నేహంతో ఎలాగైతే ఒక వేశ్యను మరిగాడు. అర్ధరాత్రీ అపరాత్రీ కొంపకు రావడం, పెళ్ళానికి తెలీకుండా మందుకొట్టి, పలావులు మెక్కి రావడం అలవాటయ్యింది. ఆ వేశ్య నూకారావు దగ్గర్నుంచి వడుపుగా డబ్బులాగేసేది. రాను రాను తమ్ముడి వాలకాన్ని రంగనాథం గమనించసాగాడు.

రంగనాయకి భర్త తాలూకు వెధవ్వేషాలు గమనించకుండా తన సొమ్ములు, సోకులతో కాలక్షేపం చేస్తుండేది. తను ప్రత్యేకించి నూకారావుని వుంద లించలేని నిస్సహాయస్థితి. రంగనాథానికి పిలిచి నాలుగు కేకలేద్దామంటే పెళ్ళాం మాటవినో, లేక నన్ను లెక్క చెయ్యకుండానో ఇల్లు పడగొట్టేసి ఇళ్ళు మనం కట్టుకుందాం అంటాడేమోననే దిగులు ఆవహించింది.

భార్యమాట పట్టుకుని తమ్ముడు ఇల్లు పడగొడదాం అనే మాటంటే తనకి నిలువనీడ వుండదు. తల్లినైతే ఎవరి పోర్షన్‌లోనో పెట్టుకుంటారు. మరి తనని చిన్నకూతుర్ని, భార్యను ఎవరింట్లో ఉంచుకుంటారు. ఒకవేళ తానూ

కూతురూ వున్నా మణిపూర్ణిమ వేరేచోట వుండటానికి ఒప్పుకోదు.

కాలం గడుస్తూండగా ఒకరోజు మణిపూర్ణిమకు నూకారావు భార్య రంగనాయకికి మాటామాటా పెరిగి పొరపొచ్చాలొచ్చాయి.

ఇదే అదనని రంగనాథం భార్య మణిపూర్ణిమ తోటికోడల్ని ఏవమ్మో అందరూ మంచి నిద్రలో వుండగా సానిదానితో కులికి నీమగడు అర్ధరాత్రి తలుపుచప్పుడు చేస్తుంటే అందరికీ ఇబ్బందౌతోంది అంది. తోటికోడలు దెప్పడంతో రంగనాయకికి అహం దెబ్బతింది.

తనకీ భర్తగురించిన నీలివార్తలు కొన్ని తెలిసి, మర్నాడు ఆలస్యంగా ఇంటికి అతను రాగానే గుమ్మంలోనే ఎదురెళ్ళి ''మీకు బుద్ధుందా! మన పెద్దాడికి బావ సంబంధాలు చూస్తున్నాడు. రెండోవాడు కాలేజీలో చదువుతున్నాడిక్కడ. మీరు వెధవ తిరుగుళ్ళు తిరుగుతున్నారని అంతా ఊరూవాడా ఒకే ఇదిగా చెప్పుకుంటున్నారు. ఇకమీదట మీరు పట్నం దానింటికెళ్తే నేనే నుయ్యో గొయ్యో చూసుకుంటాను.

ఎంత అప్రతిష్ట! అక్కయ్య మీ తిరుగుళ్ళు గురించి ఎత్తిపొడిచింది. రేపు ఇంకా ఊళ్ళో అడ్డమైనవాళ్ళూ నానా మాటలూ అనకుండా వుంటారా! మీరు మీ తిరుగుళ్ళు మానేస్తారా! లేక నన్ను పిల్లాణ్ణి తీసుకుని పుట్టింటికి పొమ్మంటారా'' అంటూ నిలదీసింది.

తాగిన మైకంలో కళ్ళువాలిపోతుండగా నూకారావు అబ్బే అదంతా వట్టిదే! నా అభివృద్ధి చూడలేక అంతా ఆడిపోసుకుంటున్నారు అంతే!! అంతే! అంటూ లోని కెళ్ళి మంచమెక్కేశాడు. ఆ రాత్రి ఆమెకు నిద్రపట్టలేదు అవమానభారంతో వళ్ళంతా దహించుకుపోయింది. కానీ ఏం చేయలేని నిస్సహాయ స్థితి, గొడవపెంచుకుంటే సంసారం వీధినపడుతుంది.

❖ ❖ ❖

పెద్దాయన జరుగుబాటులేనితనం రెండోబావగారు ముండల ముటాకోరై అప్రతిష్ట తెచ్చిపెట్టాడు. మూడోవాడు తన గొడవేదో తనుపడే వ్యక్తికావడంతో సుకుమారి రామ్మూర్తిని వత్తిడి చేసి ఇల్లు కట్టించడానికి పూనుకుంది.

భర్తవి తనవి ఎల్.ఐ.సి పట్టాలు ప్లెడ్జ్ చేసి ఐదు లక్షలు లోన్ తెచ్చి ఆరే ఆరు మాసాల్లో ఇల్లుకట్టడం పూర్తి చేశారు. పనులన్నీ యుద్ధప్రాతిపదికన జరిగాయి.

గృహప్రవేశం అయిందనిపించి, పెద్దన్నగారికి చెప్పి రామ్మూర్తి దంపతులు కొత్తింటికి మారిపోయారు. భార్యా భర్తలిద్దరూ ప్రయాసలేకుండా ఎవరి ఉద్యోగాల నుంచి వారు సకాలంలో ఇంటికి రాగలుగుతున్నారు.

రంగనాథాన్ని తన పోర్షన్ ఖాళీగా వుంచడం ఇష్టంలేక అన్నయ్యా ఇదికూడా నువ్వే వాడుకో అన్నాడు రామ్మూర్తి. రంగనాథం అతని భార్య మణిపూర్ణిమ రామ్మూర్తి పోర్షన్లోకి మారిపోయారు.

అయితే తన చిన్నకూతురు, తల్లి మాత్రం పాత పోర్షన్లో వుండేవారు. వంటావార్పూ ఆ ఇద్దరికీ రామ్మూర్తి పోర్షన్లోంచే పంపించేవారు. చిన్న కూతురి చదువు కూడా ఇప్పుడు బాగా సాగుతోంది.

ఉన్నట్టుండి రంగనాథం తల్లి బాత్రూమ్‌కెళ్ళి కాలు జారిపడిపోయింది. ఆమెకు ఎనభైయేళ్ళ వయస్సు. ఎముకలు విరగలేదు గాని నడుంనొప్పి పెట్టింది. డాక్టర్‌కి చూపిస్తే బెల్ట్‌వేసి దాన్నికొంతకాలం తియ్యొద్దని చెప్పాడు. పెద్ద కొడుకే తల్లికి కంటికి రెప్పలా కాపలా కాస్తూ వుండేవాడు.

మంగపతి ఇంట్లో అక్కడక్కడా వాన పడుతోందని అన్నయ్యా ఈ ఏడాది దాళవా ఎలాగూ లేదు కదా ఇంటికి కొత్త తడుక వేయించి, పెంకునేయిద్దాం అనే ప్రపోజల్ పెట్టాడు. దానికి రంగనాథం తమ్ముడూ నాకు కుటుంబం జరుగుబాటే కష్టంగా వుంది. నేనేం డబ్బు ఇచ్చుకోలేను. చిన్నన్నయ్యను ఏమన్నా సర్దుబాటు చేస్తాడేమో అడుగు అన్నాడు.

నూకారావుతో విషయం చెప్పగానే అలాగే మంగపతీ సగం నే భరిస్తానన్నాడు. రంగనాయకికి ఆ ఇల్లు బాగు చేయించడం సుతరామూ ఇష్టంలేదు. పడిపోతే పాత కొంపకి పెట్టుబడి పెట్టడం ఎందుకు దండగ. ఇంటికి పెట్టిందీ సానిదానికిచ్చిందీ తిరిగొస్తుందా ఏమన్నానా! పడిపోతే కొత్తది కట్టుకుంటే పోలే అంది.

పెళ్ళాం అన్న మాటలు నూకారావుకి చురుక్కుమనిపించాయి. అయినా నెమ్మదిగా ''అలా అనకు రంగనాయకీ! నువ్విలాగన్నావని అన్నయ్యకు తెలిస్తే బాధపడతాడు. ఇప్పుడా పిల్లకి పెళ్ళి చేయాలి. మా అమ్మ బాధ్యత కూడా తీసుకున్నాడు. మొన్న ఆసుపత్రికి బోలెడు ఖర్చయ్యింది'' అన్నాడు. ఏదోటి అఘోరించండి అని అక్కణ్ణుంచి ఆమె వెళ్ళిపోయింది.

రెండే రెండు నెలల్లో పెంకుతీసి లాటు వేయించి ఇంటి తడకంతా విప్పి కొత్తది అల్లించి, మరికొంత పెంకు కొని ఇంటి కప్పు మళ్ళీ కొన్నేళ్ళదాకా చెదరకుండా నేయించారు నూకారావు, మంగపతి ఇద్దరూ. పన్లోపనిగా రామ్మూర్తి డాబాకి వేసిన తెల్లరంగు మిగిలితే ఇంటి బైట లోపల అన్ని పోర్షన్లలో వైట్‌వాష్ వేయించేశ

57

పంపించి, తెప్పించకూడదూ... అసలే రోహిణీకార్తె నడుస్తోంది. వాళ్ళు వచ్చేసరికి నీళ్ళు లేక ఎండిపోతాయి'' అని అన్నాను.

''వాళ్ళకు లేని బాధ మనకెందుకు...'' అంటూ కొట్టిపారేసింది.

ఆ తర్వాత ఆ విషయం మరిచిపోయాను.

పదిహేను రోజుల తర్వాత ఓ సాయంత్రం ఆఫీసునుండి వస్తూ, క్వార్టర్స్ పక్కనుండి నడుస్తున్నా. నారాయణ వాళ్ళ క్వార్టర్స్ టెర్రస్ పై నుండి నిలబడి ఎవరో ఏదో విసురుతున్నట్టనిపించి, అనుకోకుండానే తలెత్తి చూశాను.

కుండీల్లోంచి తీసేసిన ఎండిపోయిన పూలమొక్కల్ని కిందికి విసురుతూ నారాయణ శ్రీమతి, పిల్లలూ...

నన్ను చూసి ఇంకా విసురుగా విసరడం మొదలెట్టింది ఆవిడ.

'మొక్కలు ఎండిపోవడానికి మీరే కారణం' అన్నట్టున్నాయి ఆవిడ వేడి చూపులు. నాకెందుకో గిల్టీగా అనిపించి, తలదించుకున్నా.

సమయం దొరికిందికదాని, ఆవిడ గొడవల స్వభావాన్ని ఎగతాళి చేసింది శ్రీమతి. ఆ విషయం బహుశా కూతురి ద్వారా తెలిసి, మొక్కలు ఎండిపోయినా ఫర్వాలేదంటూ వాటిని పంపకుండా ఊరుకుంది నారాయణ శ్రీమతి.

ఇద్దరి 'ఇగో'లు సంతృప్తి చెందాయి. మధ్యలో మొక్కలు మాత్రం చచ్చిపూరుకున్నాయి. మొక్కలూ ప్రాణులేనన్న స్పృహ ఇద్దరికీ లేకపోయింది. ■

55 అప్పటికి ఆ మండువాలోగిలి ఎలా తయారయ్యిందంటే ముసలిది కుచ్చిళ్ళు సవరించి కొత్త చీర కట్టుకున్నట్టు, తలకు రంగువేస్తే లేని పడుచుదనం కనబడినట్లుగా తయారయ్యింది.

పెళ్ళాం మాట పుచ్చుకుని రామ్మూర్తి పెద్దన్నతో అన్నయ్యా మీకూ అమ్మని నీ పోర్షన్ సరిపోతుందను కుంటే అందులోనే వుండు. నా పోర్షన్ అద్దెకిచ్చుకుంటా నన్నాడు. మరోలా అనుకోకు.

మండల హెడ్ క్వార్టర్స్‌లో ఇల్లు కట్టి నేనూ అప్పుచేశాను అందుకు అడిగాను అంటూ అసలు విషయం చెప్పేశాడు.

రంగనాథం కాదనలేక అలాగే నీ ఇష్టం అని దాన్ని వెకేట్ చేశాడు. అంతా బాగున్నారనుకునేటంతలో నూకా రావు భార్యకి అతను తాహతుకుమించి అప్పులు చేసి నందువల్ల ఆస్తి సగం జప్తు చేయనున్నట్లు నోటీసు వచ్చిం దని ఎవరో చెప్పారు.

ఆమె నిద్ర మాత్రలు మింగేసింది. నూకారావు విషయం తెలిసి పట్నం తీస్కెళ్ళి పెద్ద ఆసు పత్రిలో ఐసియులో పెడితే బ్రతికింది. కాని కొత్తగా తల ఊపుడు రోగం పట్టుకుంది. అతని చేతి చమురు వైద్యానికిగాను అరవైవేలు వదిలిపోయింది.

చీకట్లో మోపెడ్‌మీద రామ్మూర్తి భార్య పారుగూర్చించి ఇంటికొస్తూండగా లారీగుద్ది రక్తపుమడుగులో కొట్టుకుని చనిపోయింది.

ఆమె ఐడెంటినీ చూసి పోలీసులు ఫోన్ చేస్తే భార్య సుకుమారి కోసం ఏక్సిడెంటు స్పాట్‌కెళ్ళాడు. పోలీసలు కేసు బుక్ చేశారు. పోస్ట్‌మార్టం చేసి డ్రైవర్ని అరెస్టు చేశారు.

అన్నదమ్ములు ముగ్గురూ రామ్మూర్తిని తీసుకుని స్వగ్రామం వచ్చేశారు. మరదలి శవాన్ని దహనం చేసి తమ్ముణ్ణి అక్కడే వుంచేసుకున్నారు. కొత్త ఇంటిని ఖాళీ చేయించి స్వంత పోర్షన్‌లోకి అతని సరంజామాను తెప్పించేశారు.

అతని పోర్షన్‌లో అద్దెకున్న వ్యక్తిని వెంటనే ఖాళీ చేయించేశారు. మండల కేంద్రంలో ఇల్లు అద్దెకిచ్చే ఏర్పాటు చేశాడు రామ్మూర్తి.

తమ్ముడికి తిరిగి పెళ్ళి చెయ్యాలనే ప్రయత్నం రంగనాథం ప్రారంభించాడు. ముందు వద్దన్నా అన్నగారే దూరపు సంబంధం చూసి అన్నవరం తీసెక్కళ్ళి గుళ్ళో పెళ్ళి చేసి రామ్మూర్తిని తిరిగి ఓ ఇంటివాణ్ణి చేయగలిగాడు.

నిజం చెప్పాలంటే నలుగురున్నందువల్ల ఆ మండువా లోగిట్లో ఒకరికొకరు సహకరించుకుని జీవితాల్ని ఆనందమయం చేసుకున్నారు.

ఇప్పుడు అటువంటి మండువాలోగిళ్ళ కన్నా అలా పెళ్ళాడేయడం అలా వేరుపడిపోవడం ఆ తర్వాత విడిపోవడం, లోగడ పెద్దలకు ఆలోచన వున్నందువల్ల ఇటువంటి మండువాలోగిళ్ళు కట్టారు. సుఖించారు.

అందుకే కలిసివుంటే కలదుసుఖం అన్నారు పెద్దలు. ఆలోచిస్తే కష్టానికీ సుఖానికీ నలుగురున్న వుండువాలోగిలి ఆ ఊళ్ళో ఆదర్శప్రాయమై నిలబడింది. ■